


## జగదేవ్‌పూర్‌లో రజకుల కొవ్వొత్తుల ర్యాలీ

- నిందితులను ఉరితీయాలని భారీ నిరసన
- అగ్రకులాల దౌర్జన్యం నశించాలని రజక సంఘాల నినాదాలు

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 26
(వుదయం ప్రతినిధి)

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజకులపై జరిగిన దాడి, పసికందు మరణానికి నిరసనగా జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో రజక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ అమానుష ఘటనను ఖండిస్తూ వందలాది మంది రజకులు రోడ్లపైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. ర్యాలీలో పాల్గొన్న రజకులు అగ్రకులాల దౌర్జన్యం నశించాలని, బాధిత రజక కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పసికందును చంపిన హంతకులను కఠినంగా శిక్షించి, ఉరితీయాలని డిమాండ్ చేశారు. రజకులపై భౌతిక దాడులకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, జగదేవ్‌పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచకొండ సీతారాములు పాల్గొని ప్రసంగించారు. శాంతియుతమైన జాతరలో ఇలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం సమాజానికి సిగ్గుచేటని, రజకుల ఐక్యతను చాటుతూ న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రజక సంఘాల నాయకులు, రాజకీయ ప్రతినిధులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర ఘటనపై బీసీ జనసభ ఆగ్రహం

- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్

పెద్దపల్లి ఫిబ్రవరి 26
(వుదయం ప్రతినిధి)




నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో( మల్లన్న గుడి) మల్లికార్జున స్వామి గుడిలో బీసీ బిడ్డపై దాడి, రెండు నెలల పాప హత్య ఘటనను బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారామ్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనలో పాల్గొన్న బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షలు పడేలా హత్యానేరం కేసులు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం బీసీ జనసభ, యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమ్మెర గ్రామంలో బీసీ బిడ్డపై దాడి, రెండు నెలల పసిపాప హత్యకు సంబంధించిన ఘటనను సుమోటోగా స్వీకరించి కేసును నమోదు చేయాల్సిన పోలీసులు.. బాధితులపైనే ఉల్టా కేసులు బనయించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. అసలు ఘటన జరిగిన సమయంలో బాధితురాలు దగ్గర చిన్నారి లేదంటూ బుకాయించడం సిగ్గుచేటు అని అన్నారు. ఇవాళ సోషల్ మీడియా, ప్రముఖ ఛానల్లో రిలీజ్ అయిన వీడియోలను చూసి ఏం సమాధానం చెప్తారని పోలీస్ అధికారులను ప్రశ్నించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. రెండేళ్ల పాలనలో బీసీలపై అనేక దాడులు జరిగాయి అని గుర్తు చేశారు. ప్రజాపాలన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ పాలన, కుల పాలన, విసునూరి రామచంద్రారెడ్డి పాలనను తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని కోటి రూపాయల నష్టపరిహారం తో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే గతంలో యాదవ, కురుమల ఆధ్వర్యంలో కొనసాగిన మల్లన్న ఆలయాలను వారికే అప్పగించాలని, ధర్మకర్తలుగా.. ట్రస్టీలుగా వారిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. మా దేవుడు మా గుడి మా పాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. ఇందులో భాగంగానే వచ్చే నెల ఏడున చలో కుమ్మెర మల్లన్న స్వామి కార్యక్రమానికి పిలుపునిచ్చామని అన్నారు. వచ్చే నెల 13న హైదరాబాదులోని ఎండోమెంట్ కార్యాలయం ముందు "మల్లన్న మతా స్ఫూర్తి ధర్నా" నిర్వహిస్తామని ప్రకటించారు. యాదవ కురుమల చారిత్రక సాంస్కృతిక సమతాస్ఫూర్తిని కాపాడేందుకు భారీ ఎత్తున శివసత్తులు ఒగ్గు కళాకారులతో పాటు కురుమ యాదవులు పెద్ద ఎత్తున తరలిరావాలని రాజారామ్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, బీసీ కుల సంఘాల జేఏసీ అధ్యక్షుడు కాటం నరసింహులు, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ,విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, ఓయూ విద్యార్థి నాయకులు పోగుల చిరంజీవి, కొమ్మనబోయిన సైదులు, మధు, రమేష్, అరవింద్, , గంగుల మధు, శ్రీరామ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసర ప్రాంతాలను మధ్యాహ్న భోజన పరిశీలన



- పర్యవేక్షణ బృందం నోడల్ అధికారి శ్రీకాంత్

ఖానాపురం, ఫిబ్రవరి 26
(వుదయం ప్రతినిధి:

మండలంలోని బుధరావుపేట గ్రామ ప్రజా పరిషత్ పాఠశాల పరిసర ప్రాంతాలను మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు పట్టికను క్షుణంగా పర్యవేక్షణ బృందం నోడల్ అధికారి శ్రీకాంత్ సభ్యులు కుమారస్వామి, రఘు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిరక్షణ బృందం విద్యార్థుల చదువు, మధ్యాహ్న భోజన మెనూపై ప్రధానోపాధ్యాయుడికి పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బద్రు ఉపాధ్యాయ బృందం రవీంద్రచారి, స్వర్ణలత, సంపూర్ణ, రాజ్కుమార్, సిఆర్పి భాస్కర్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 9 13 వరకు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం!

కాజీపేట, ఫిబ్రవరి 26
(వుదయం ప్రతినిధి) :

హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా సహాయంతో మార్చి 9 నుండి 13 వరకు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, విభాగాధిపతి ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను గురువారం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికత ఆధారిత బోధన పద్ధతులు నేటి నూతన విద్యా విధానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కాలానుగుణ మార్పులకు అనుగుణంగా ప్రతి అధ్యాపకుడు తన ప్రతిభను, బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ, అధ్యాపకుల వృత్తి నైపుణ్యాల పెంపు కోసం ఇటువంటి విస్తరణ కార్యక్రమాలు అత్యంత అవసరమని వివరించారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం నిరంతర శిక్షణా కార్యక్రమాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ఈ అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం ద్వారా నూతన విద్యా విధానంపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ఆధునిక బోధనా పద్ధతులను అలవర్చుకునే అవకాశముంటుందని తెలిపారు. అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్రధారులని, వారికి సమకాలీన జ్ఞానం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో అన్ని సైన్స్ గ్రూపు, ఫార్మసీ అధ్యాపకులు పాల్గొనవచ్చు అని, ఈ ప్రోగ్రాం లో పాల్గొనే డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ఓడి సీసీఈ వర్తిస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకులు, ఇతర బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహితపై అత్యాచార ప్రయత్నం చేసిన నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

వుదయం న్యూస్ కొండపాక
ప్రతినిధి ఫిబ్రవరి 26




ఖమ్మంపల్లి గ్రామనికి చెందిన వివాహిత పై ఈ నెల 23వ తేదీన అదే గ్రామానికి చెందిన బట్టా విష్ణు వయస్సు 33సంవత్సరాలు గల అతను ఇంట్లో ఎవరు లేని సమయంలో వెళ్లి ఆమె ఫోన్ నెంబర్ ఇవ్వుమంటూ బలవంతంగా ఆమెపై అత్యాచారయత్నం చేయబోయాడని, అతని నుండి తప్పించుకుని బయటకు వెళ్లడానికి ప్రయత్నించగాఆమెను కదలకుండా గట్టిగా పట్టుకోగా బూతు మాటలు తిడుతూ నోరు మూసాడని, అతని నుండి తప్పించుకొని వచ్చిబాధితరాలు స్థానిక త్రిటౌన్ లో కంప్లైంట్ ఇవ్వగా నిందితున్ని పట్టుకొని గురువారం రోజు కోర్ట్ లో హాజరు పరిచామని, న్యాయస్థానం అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్టు త్రీటౌన్ సీఐ లక్ష్మి బాబు తెలిపారు.ఈ సందర్భంగా సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మీబాబు మాట్లాడుతూ మహిళలు ఏదైనా వేధింపులు, బెదిరింపులు లేదా ఇతర సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలని,ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి మహిళా షీ టీం సిబ్బంది నేరుగా బాధితురాలి వద్దకు వెళ్లి సమస్యను వివరంగా తెలుసుకొని, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. బాధితురాలి గోప్యతను కాపాడుతూ, ఆమెకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుంది.మహిళలు ఎటువంటి భయాందోళనలు లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు అందిన వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు!




సుబేదారి, ఫిబ్రవరి 26
(వుదయం ప్రతినిధి) :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో "ఆధునిక గ్లోబల్ నిర్మాణంలో సమకాలీన సమస్యలు" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ, మారుతున్న కాలానుగుణ పరిస్థితుల్లో వర్తక వ్యవహారాలు జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి విస్తరిస్తున్నాయని తెలిపారు. గ్లోబలైజేషన్ నేపథ్యంలో వ్యాపార రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నూతన వ్యూహాలు అవసరమని సూచించారు. వెస్ట్ బెంగాల్ వర్సిటీ అధ్యాపకులు డాక్టర్ రాజేంద్ర నాయర్, విభాగ ఆచార్యులు వరలక్ష్మి, అమరవేణి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ ప్రసంగిస్తూ, గ్లోబల్ ప్రపంచం రోజురోజుకు విస్తరిస్తోందని, విద్యార్థులు సమకాలీన పరిణామాలను అర్థం చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ, సమకాలీన గ్లోబల్ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు వ్యాపార రంగంలో నూతన ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ సదస్సు 150 పత్రాలు వచ్చాయని, విజయవంతానికి సహకరించిన అధ్యాపకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం చూద్దాం రారండి

- దేవస్థానం- కోనాపురం. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకల
- చెన్నారావుపేట్ ఎస్సై గారికి ఆహ్వానం

చెన్నారావు పేట పిబ్రవరి 26.
( వుదయం న్యూస్ ప్రతినిధి )

చెన్నారావుపేట మండల్ కోనాపురం గ్రామంలో12వ వార్షిక కళ్యాణ మహోత్సవ జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన గ్రామ పెద్దలుచెన్నారావుపేట మండలంలో ఎంతో ప్రాచుర్యం పొందిన కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై నేడు అనగా 27 ఫిబ్రవరి రోజున కళ్యాణ మహోత్సవం జరగనుంది. కోనాపురం గ్రామంలోని గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవ జాతర ఉత్సవాలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం కూడా 12వ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా 27 ఫిబ్రవరి శుక్రవారం రాత్రి 8 గంటలకు ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ అర్చకులు కసివొజ్జల శివకృష్ణ చార్యులు వెల్లడించారు. గురువారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా 27 ఫిబ్రవరి శుక్రవారం రోజు రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం, 3 మార్చి మంగళవారం రోజున జాతర (ప్రభ బండ్లు), 7 మార్చి శనివారం రోజున స్వామి వారి రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు స్వయంభుగా వెలిసిన శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి, పాదాలు, పకృతి సాహసిద్ధంగా ఏర్పడిన కోనేరు మరెన్నో ప్రత్యేకలు కలిగిన ఈ దేవాలయాన్ని, జరగబోయే కళ్యాణ మహోత్సవాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందాలని ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు కోరారు.

## బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- ఏర్పాట్లు సత్వరమే పూర్తి చేయాలి
- ధర్మపురి బ్రహ్మోత్సవాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష

ధర్మపురి ఫిబ్రవరి26
(వుదయం ప్రతినిధి):

ధర్మపురిలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నం,ధర్మపురి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ విస్తృతంగా సమీక్షించారు. ఉత్సవాల నేపథ్యంలో గోదావరి తీరం నుంచి దేవాలయ ప్రాంగణం వరకు పలు ప్రాంతాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.గోదావరి నది తీర ప్రాంతాలు, దేవాలయ ప్రాంగణం, కళ్యాణ మండపం, కోనేరు, ఇసుక స్తంభం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి, ఎక్కడైనా మిగిలిన పనులు ఉన్నట్లయితే వాటిని తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం ధర్మ పురి తహసీల్దార్ కార్యాలయం లో బ్రహ్మోత్సవాలు (జాతర)-2026 నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల విజయవంతమైన నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తులకు మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, శానిటేషన్,తాగునీటి సదుపా యం,ఆరోగ్య శిబిరాలు,అగ్నిమా పక సిబ్బందిని సిద్ధంగా ఉంచా లని ఆదేశించారు.అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకోవాలని, బ్రహ్మోత్సవాల కోసం ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు. కేటాయించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా నిర్వహించి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్,డిఆర్డీవో, డిపిఆర్ఓ,ఈఈ ఆర్ద బ్ల్యూఎస్, మున్సిపల్ చైర్మన్ వేముల. నాగలక్ష్మి,దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల.శ్రీనివాస్ కౌన్సిలర్లు,ధర్మకర్త మండలి సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపిడివో రవీందర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## చిత్రలేఖన పోటీలో సెయింట్ పీటర్స్ ప్రతిభ

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 26
(వుదయం ప్రతినిధి) :


జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలో "సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ "హనుమకొండ ఓల్డ్ బస్ డిపో పుల్లయ్య కళానిలయం జనగాం వారు నిర్వహించిన చిత్రలేఖన పోటీల లో సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని (7) బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు ఎస్. శ్రీకృతి 7వ, జే. అలెక్సియా 6వ, ఆర్. శాన్వి 6వ, బి.జాహ్నవి 7వ, జి. రితిక 7వ, మీనాక్షి భారతి 9వ, ఎ. హన్షిక 9వ తరగతి బహుమతులు సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపు మాథ్యూస్ రెడ్డి డైరెక్టర్ గోపు సునీత రెడ్డి విద్యార్థులను డ్రాయింగ్ మాస్టర్ రాపోలు శ్రీనివాస్ ను అభినందించారు. ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వెలుగుమట్ల నిర్వాసితులకు అండగా నిలిచిన బీజేపీ

- అంబేద్కర్ భవన్‌లో బాధితులకు అన్నదానం.
- మీకు న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుంది.
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు భరోసా.

ఖమ్మం, వుదయం బ్యూరో
ఫిబ్రవరి 26:

ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల వద్ద ఉన్న భూదాన్ బోర్డు స్థలంలో నివాసం ఉంటున్న నిరుపేదల గుడిసెలను ప్రభుత్వం తొలగించడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. సర్వం కోల్పోయి, కళ్లెదుటే తమ గూడు చెదిరిపోవడంతో నిరాశ్రయులైన ఆ అభాగ్యులకు ప్రస్తుతం నగరంలోని టీటీడీసీ అంబేద్కర్ భవన్ ఆశ్రయం కల్పించింది. కట్టుబట్టలతో మిగిలి పసిపిల్లలు, వృద్ధులతో సహా ఆకలిదప్పులతో అలమటిస్తున్న ఆ బాధితుల కన్నీళ్లు తుడిచేందుకు భారతీయ జనతా పార్టీ నాయకులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు.కడుపు నిండా భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆకలి తీర్చేందుకు బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు తక్షణమే స్పందించారు. గురువారం సాయంత్రం నేరుగా అంబేద్కర్ భవన్‌కు చేరుకున్న బీజేపీ ముఖ్య నాయకులు, నిరుపేదల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. బాధితులకు స్వయంగా తమ చేతుల మీదుగా అన్నదానం చేసి పెద్దదిక్కుగా నిలిచారు. భోజనంతో పాటు వారికి అవసరమైన స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించారు.



ఆశ్రయం కోల్పోయి గుండెకోతతో ఉన్న తమను ఆదుకునే వారు లేరా అని ఎదురుచూస్తున్న తరుణంలో.. కష్టకాలంలో తమ ఆకలి తీర్చి, ధైర్యం చెప్పిన నాయకులకు బాధితులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన నాయకత్వం అని బీజేపీ నేతలు ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా నిరూపించారు. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన ఈ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ అయినా మాట తప్పని కలెక్టర్ హనుమంత రావు

- భరత్ చంద్రా చారి కుటుంబానికి ఇదిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి / ఫిబ్రవరి
వుదయం జిల్లా ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్రా చారి ని గతంలో కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకున్నారు. ప్రతి నెల అతని చదువుకు ఆర్థిక భరోసాని 5000 రూపాయలు ఇస్తూ వారి కుటుంబానికి నెల వారి సరుకులను అందిస్తున్నారు. భరతచంద్ర చారి కుటుంబం నివసించడానికి ఇల్లు లేకపోవడం, వారు ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకొని ఉండటానికి ప్రభుత్వం తరుపున 225 గజాల ఇంటి స్థలాన్ని మంజూరు చేయించడంతో పాటు గురువారం ఇందిరమ్మ ఇంటికి కూడా భూమి పూజ చేయటం జరిగింది. భరత్ కి ఎల్లవేళల అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.భరత్ నాకు ట్రాన్స్ఫర్ అయినది అని కలెక్టర్ భరత్ కి చెప్పటం జరిగింది. అయినా నీకు ఏం ఇబ్బంది వచ్చిన నన్ను సంప్రదించాలని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇల్లు నాణ్యతతో మరియు వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డ, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ, సబ్ ఇన్స్పెక్టర్, ఎంపీవో, పంచాయత్ సెక్రటరీ, సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.




## న్యాయవాదుల దీక్షకు పేట బిజెపి మద్దతు

నారాయణపేట ఫిబ్రవరి 26
(వుదయం ప్రతినిధి)

న్యాయవాద పరిరక్షణ చట్టం అమలు కొరకై గత నాలుగు రోజులుగా నారాయణపేట కోర్టు ముందు దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు నాలుగవ రోజు నాటి బృందానికి సంఘీభావంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య నాయకత్వంలో బిజెపి కార్యకర్తలు సంఘీభావంతో పాటు మద్దతు తెలిపారు.సందర్భంగా వారిని ఆహ్వానించి న్యాయవాదులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర ప్రభుత్వం న్యాయవాది రఘువీర్ యాదవ్ రాష్ట్రం నలుమూలల నుండి ఫెడరేషన్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు అన్ని కోర్టుల పరిధిలో నుండి రోడ్డెక్కి పాదయాత్రలు చేస్తున్న న్యాయవాదులను పట్టించుకోవడం లేదన్నారు. పాదయాత్రలకు మద్దతుగా నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు దీక్షలో ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, కోటకొండ సీతారామారావు, కురుమన్న గౌడ్ ,టి రామచంద్రయ్య ,లక్ష్మీపతి గౌడ్, కే నరసింహులు,క్రాంతి కుమార్, సంజన లక్ష్మీనారాయణ ,కృష్ణ కాళేశ్వరం నాయకత్వంలో రాములు ,మోహన్ యాదవ్, మహేష్ యాదవులు పాదయాత్రకు బయలుదేరి వెళ్ళినారు.

## కోదాడలో ట్రాఫిక్‌కు అంతరాయం

- కర్లా రాజేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన కేటీఆర్ – ఇబ్బంది పడ్డ ప్రయాణీకులు

కోదాడ: ఫిబ్రవరి 26(వుదయం)

కర్లా రాజేష్ కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం కోదాడకు రావడంతో పట్టణంలో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆయన రాక సందర్భంగా పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి ర్యాలీగా వెళ్లడంతో ప్రధాన రహదారులపై వాహనాలు నిలిచిపోయాయి.దీంతో పలు ప్రాంతాల్లో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరామర్శ కార్యక్రమం కోసం వచ్చిన సందర్భంలో ర్యాలీ అవసరమా అనే అంశంపై స్థానికులు చర్చించుకున్నట్లు తెలిసింది. ప్రజా ప్రతినిధుల రాక సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు చర్యలు తీసుకుంటే ఇలాంటి ఇబ్బందులు తగ్గుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.





## దమ్మక్కపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

కొండపాకఫిబ్రవరి 26 (వుదయం):మండల పరిధిలోని దమ్మక్కపల్లి మండల ప్రజాపరిషత్ పాఠశాలలో గురువారం రోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగాపాల్గొన్న మండల నోడల్ అధికారివిఠల్,పాఠశాలప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ పాత్ర పోషించిన విద్యార్థులను అభినందించారు , అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాముఖ్యతతో పాటు, ఉపాధ్యాయ వృత్తిలో ఉండే ఇబ్బందులను అర్థం చేసుకోవడమే కాకుండా, చక్కటి విద్యార్థులుగా తయారు కావడానికి, జీవితంలోఉన్నత మెట్లు ఎక్కడానికి ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఎంతగానో దోహదపడుతుంది అన్నారు. ఈ పరిపాలన దినోత్సవం లో డీఈఓ గా కళ్యాణి, ఎంఈఓ గా రిషిత్, ఎంఎన్ఓ గా శివాని, హెచ్ఎం గా మహేష్ వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

### జిల్లాలో జరిగిన ఉపాధి హామీ పనుల మీద కేంద్ర బృందంనకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ఫిబ్రవరి 26(వుదయం)మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం ఎః ? ఉ ఖీంఓ ఉ గా మారుస్తున్న తరుణంలో ఓాఖీఆ (కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ) కేంద్ర బృందం సభ్యులు సంజయ్ కుమార్ నేతృత్వంలో తేది.26-02-2026 నుండి 28-02-2026 వరకు సూర్యాపేట జిల్లాలో పర్యటన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో సమావేశమయ్యారుఇట్టి సమావేశంలో సూర్యాపేట జిల్లాలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. అనంతరం ఈజీఎస్ పథకాల పనులపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శనను కేంద్ర బృందం, కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, కేంద్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి..



. కోదాడ ఫిబ్రవరి 26(వుదయం)ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా నాయకురాలు వేలది పద్మావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని దొరకుంట గ్రామంలోని గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి.. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడాతు. వెంటనే కూలి డబ్బులు అందించాలని పొద్దున ఫోటో సాయంత్రం ఫోటో రద్దు చేయాలని పని ప్రదేశాలలో త్రాగు నీరు, టెంట్, మెడికల్ కిట్లు సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా వి బి జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెట్లు గద్దల నాగమణి,పాలడుగు భవాని,విజయమ్మ , మెట్లు కూలీలు పాల్గొన్నారు.

### అగ్ని గుండాలు వైభవంగా నిర్వహణమార్కండేయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు



చండూరు, ఫిబ్రవరి 26 (వుదయం విలేఖరి )చండూరు శ్రీ మార్కండేశ్వర స్వామి జాతరలో భాగంగా గురువారం అగ్నిగుండాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగిన ఈ వేడుకలకు వందలాది భక్తులు తరలివచ్చారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో స్వామి?అమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచార పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను ఆలయ రాజగోపురం నుంచి పుష్పాలతో అలంకరించిన నంది వాహనంపై ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామి?అమ్మవార్లతో పాటు వీరభద్రుని వంశీకులు ప్రభలతో అగ్నిగుండాలపై నడుస్తూ దాటగా, భక్తులు భక్తిశ్రద్ధలతో అనుసరించారు.తరువాత మంగళవాయిద్యాల నడుమ ఖడ్గం వేస్తూ దేవాలయానికి తిరిగి చేరుకున్నారు. అనంతరం త్రిశూల తీర్థం, వసంతోత్సవం, అవబృథ స్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# జిల్లాలో 195 అబాండెడ్ వాహనాలు

**6 నెలల్లో క్లెయిమ్ చేయకపోతే బహిరంగ వేలం**
**యాజమాన్య హక్కు కలిగిన వారికి చివరి అవకాశం,**
**గడువు 6 నెలలువాహనాల జాబితా జిల్లా పోలీస్ అధికారిక సోషల్ మీడియాలో అందుబాటులోజిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి**



కామారెడ్డి, ఫిబ్రవరి 26 (వుదయం): జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో యజమానులు వదిలివెళ్లిన (అబాండెడ్) మొత్తం 195 వాహనాలు ప్రస్తుతం జిల్లా పోలీసు కార్యాలయంలో భద్రపరిచి ఉంచినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలు చాలా కాలంగా యజమానులు లేకుండా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉండటంతో ప్రభుత్వ ఆస్తిగా మారే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అందువల్ల డిస్ట్రిక్ట్ పోలీస్ యాక్ట్?1861 లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను చట్టబద్ధమైన విధానంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. వాహనాలపై చట్టబద్ధమైన యాజమాన్య హక్కు కలిగిన వ్యక్తులకు ఇది చివరి అవకాశమని తెలియజేస్తూ, ఈ నోటిఫికేషన్ తేది 26.02.2026 నుండి 6 నెలల లోపు సంబంధిత ఆధారాలతో జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఎంటివో ఆఫీసులో సరైన వాహన పత్రాలను చూపించి తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత గడువు అనంతరం ఎలాంటి క్లెయిమ్‌లు స్వీకరించబడవని, చట్ట ప్రకారం వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని స్పష్టం చేశారు.వివిధ పోలీస్ స్టేషన్లలో వదిలివేయబడిన 195 అబాండె వాహనాల పూర్తి జాబితా జిల్లా పోలీస్ కార్యాలయంలో, కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. యాజమాన్య హక్కు కలిగిన వారు జాబితాను పరిశీలించి, అవసరమైన పత్రాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. వాహనాలకు సంబంధించిన వివరాల కోసం రిజర్వు ఇన్స్పెక్టర్ ఏ. నవీన్ (ఏంటిఓ) ని సెల్ నంబర్లు 87126 86111 లేదా 87125 25970 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

### ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ పోటీల్లో పాల్గొనడానికి పేర్ల నమోదుకు నేడే చివరి రోజు.ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గుజ్జు శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి.




కరీంనగర్, ఫిబ్రవరి 26, (వుదయం ప్రతినిధి) : కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ పోటీల్లో పాల్గొనడానికి పేర్ల నమోదు చేసుకోవడానికి శుక్రవారం సాయంత్రం వరకు అవకాశం ఉందని,ఆసక్తి కలిగిన క్రీడాకారులు , టీంలు పేర్లు నమోదు చేసుకోవాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోఆర్డినేటర్స్ గుజ్జు శ్రీనివాస్, మాడ వెంకటరెడ్డి లు ఓ ప్రకటనలో తెలిపారు. ఖేలో ఇండియాలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతీ లోక్ సభ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్న పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవ ప్రోగ్రాం నిర్వహించాలని తలపెట్టారని, ఈ ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడాంశాలలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ యువతి యువకులకు ఈ ప్రోగ్రాం మంచి వేదిక అవుతుందన్నారు. మార్చ్ ఒకటి నుండి 3 వ తేదీ వరకు అసెంబ్లీ స్థాయిలో , మార్చి 5 నుండి 7 వరకు పార్లమెంటు స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందని, మార్చి 8న కరీంనగర్లో బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. పార్లమెంటు పరిధిలో జరిగే క్రీడల్లో పాల్గొనాలనుకునే టీంలు, క్రీడాకారులు మరింత సమాచారం కోసం 9866406565, 98669 04669 చరవాణి నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

### 36 ఏళ్ల ప్రజాసేవకు ముగింపు ? ఉపాధ్యాయుడికి ఘన వీడ్కోలు ఉపాధ్యాయుడు బి. జీన్ రాజ్, కు శాలువా కప్పి సత్కరించిన్న సర్పంచ్ ప్రియాంక రాజేందర్



జహీరాబాద్, ఫిబ్రవరి 26 (వు దయం )సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల కేంద్రం గురుజువాడ గ్రామంలో దీర్ఘకాలం విద్యా సేవలందించిన పదవీ విరమణ ఉపాధ్యాయునికి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి. జీన్ రాజ్, గ్రామ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ పాల్గొని,ఉపాధ్యాయుడు బి. జీన్ రాజ్, కు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గురుజువాడ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ . ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణానికి పునాది వంటిదని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అమోఘమని అన్నారు. గ్రామ అభివృద్ధి, విద్యా విస్తరణలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, యువకులు పాల్గొని పదవీ విరమణ చేసిన గురువుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పసిపాప మరణానికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**రజక సంఘం అధ్యక్షుడు వట్టికోటి శ్రీనివాస్ డిమాండ్**



చండూరు, ఫిబ్రవరి 26 (వుదయం విలేఖరి)నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న పసిపాప మరణ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని చండూరు మండలం బోడంగిపర్తి బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యుడు, రజక సంఘం అధ్యక్షుడు వట్టికోటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కుల దురహంకారంతో జరిగిన ఈ దారుణ ఘటన తెలంగాణ సమాజాన్ని కలచివేసిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఎన్నో దశాబ్దాలు గడిచినా రాష్ట్రంలో ఇంకా కుల వివక్ష కొనసాగుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. రెండు నెలల పసికందును అమానుషంగా హింసించి మరణానికి కారణమైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఇటువంటి ఘటనలను సీరియస్‌గా తీసుకుని బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని ఆయన అన్నారు. నిర్దోషి శిశువు మరణానికి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకూడదని, చట్టం ముందు అందరూ సమానమనే విషయాన్ని నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనపై అన్ని వర్గాల ప్రజలు ఖండన వ్యక్తం చేస్తుండగా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వట్టికోటి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# 103 కిలోల బరువున్నా మహిళకు విజయవంతమైన శస్త్ర చికిత్స



పెద్దపల్లి ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) ముత్తారం మండలానికి చెందిన ఒక 45 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి మరియు తీవ్ర రక్తస్రావం తో బాధ పడుతూ ముత్తారం మాజీ జిఖుఅ గారిని సంప్రదించగా, వారు ఎ మినిస్టర్ శ్రీధర్ బాబు సార్ కి విషయం తెలియ పరచారుమినిస్టర్ గారి సూచనల మేరకు సదరు పేషెంట్ ను డా శ్రీధర్ ఆఅఊా పెద్దపల్లి గారు పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రి లో అడ్మిట్ చేశారు. ఈ పేషెంట్ కి గర్భ కోశం లో ప్రాబ్లం ఉందని గుర్తించి ,అవసరం ఉన్న పరీక్షలు అన్ని నిర్వహించారుఈ పేషెంట్ 103 కిలోల బరువు కలిగి ఉంది ,ఇది చాలా కష్టతరమైన ఆపరేషన్ అయిన కూడా అత్యంత నైపుణ్యం ,అనుభవం ఉన్న డా. బి. శ్రీనివాస్ గారిని హైదరాబాద్ నుంచి పిలిపించి ఈ రోజు ఆ మహిళకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగిందితరచూగా హై రిస్క్ ఆపరేషన్స్ నిర్వహించడం లో ముందున్న వైద్యులను మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ ని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గారు అభినందించారు. అలాగేపెద్దపల్లి ఆసుపత్రి లో అందుతున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని ఒక ప్రకటన లో తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మధ్యాహ్న భోజన నాణ్యతపై అసహనం- వంట గది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశం**

సిద్ధిపేట, ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలువుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా పరిశీలించిన ఆమె, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజన నాణ్యతపై పలు సూచనలు చేశారు.తనిఖీలో భాగంగా వండిన బిర్యానీ అన్నం, బిర్నిస్ క్యాబేజీ ఆలుగడ్డ టమాటా కూర, సాంబారును కలెక్టర్ పరిశీలించారు. బిర్యానీ, సాంబారుల నాణ్యత మరింత మెరుగుపరచాలని, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 'కామన్ డైట్ మెనూ'ను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల హాజరుకు అనుగుణంగా వంట సరుకులు, కూరగాయలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పాఠశాల ప్రిన్సిపాల్‌ను కలెక్టర్ ఆదేశించారు. భోజనం అందరికీ సరిపోయేలా చూడాలని, స్టోర్ రూమ్‌లోని సరుకులను భద్రంగా నిల్వ చేయాలని సూచించారు.పాఠశాలలోని డైనింగ్ హాల్, వంట గది పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఫర్నిచర్‌ను శుభ్రం చేయించి, విద్యార్థులు కూర్చుని భోజనం చేసేందుకు అనువైన వాతావరణం కల్పించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే రూ. 10 వేల జరిమానా-


***గజ్వేల్‌లో ముగ్గురికి రూ. 30,000 పెనాల్టీ విధించిన కోర్టు***
***- రోడ్డు ప్రమాదాల నివారణకే తనిఖీలు: ట్రాఫిక్ సీఐ మురళి***



గజ్వేల్, ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి)మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు కోర్టు భారీ జరిమానా విధించింది. గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ నిరేష్ మరియు సిబ్బంది గత కొన్ని రోజులుగా పట్టణంలోని పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్ మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో వీరు మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.పట్టుబడిన ముగ్గురు నిందితులను గురువారం గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ సీ. మనివీర్ గారి ముందు హాజరుపరిచారు. విచారణ చేపట్టిన మెజిస్ట్రేట్, నిందితులకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 30,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ యం. మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల సదరు వాహనదారుడితో పాటు ఇతర ప్రయాణికులకు కూడా ప్రాణాపాయం ఉంటుందని హెచ్చరించారు. కోర్టు భారీ జరిమానాలు విధించడం వల్ల వాహనదారుల్లో మార్పు వస్తుందని, ప్రజల రక్షణ కోసమే ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ఘనంగా సామాజిక సమరసతా క్యాలెండర్ ఆవిష్కరణ

*- సంత్ శిరోమణి గురు రవిదాస్ బోధనలు నేటి సమాజానికి ఆదర్శం*
*- ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్*



గజ్వేల్, ఫిబ్రవరి 26 ( వుదయం ప్రతినిధి)సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సామాజిక సమరసతా వేదిక గజ్వేల్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సామాజిక సమరసతా వేదిక అఖిల భారత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ బోధించిన సమానత్వం, మానవత్వం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. కులమత భేదాలకు అతీతమైన సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయన జీవితం సామాజిక న్యాయం మరియు సోదరభావానికి ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ.. ఆనాటి పాలకుడు సికిందర్ లోడి బలవంతపు మత మార్పిడులను రవిదాస్ దీటుగా ఎదుర్కొన్నారని తెలిపారు. సంత్ రవిదాస్‌ను ఇస్లాంలోకి మార్చడానికి వచ్చిన పీర్ సద్న, రవిదాస్ బోధనలకు ప్రభావితుడై తన పేరును రామదాసుగా మార్చుకుని ఆయనకు శిష్యుడిగా మారారని గుర్తుచేశారు. ప్రాణం పోయినా స్వచ్ఛమైన వైదిక ధర్మాన్ని వీడనని చాటిన గొప్ప వ్యక్తి రవిదాస్ అని ఆయన శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ అశ్విన్, డాక్టర్ సురేష్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ నాగేందర్ పాల్గొన్నారు. అలాగే సామాజిక కార్యకర్తలు సోమేందర్, కాశమైన సందీప్ కుమార్, పాండరి మరియు మోచి కుల సంఘం సభ్యులు బైరి రవి, ఆనంద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భాధ్యతలు స్వీకరించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

**అభినందనలు తెలిపిన టీబీసీ జేఏసీ తెలంగాణ మున్నూరు కాపు సంఘం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ పెన్షనర్స్ సంఘాల నాయకుడు హరి అశోక్ కుమార్ ఆ సంఘాల ప్రతినిధులు**



జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు గురువారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కమిషనర్ స్పందన ల సమక్షంలో చైర్ పర్సన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లు భాద్యత లు స్వీకరించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లను టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆయా సంఘాల ప్రతినిధులు పట్టు శాలువాలు పుష్ప గుచ్చాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సీనియర్ సిటిజన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు ఎండి యాకూబ్ ఎండి జాఫర్ కొయ్యడ సత్యనారాయణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు పుప్పాల గంగాధర్ పుప్పాల కిషోర్ కుమార్ పుప్పాల నర్సింగ రావు కొండేం గారి శ్రీధర్ మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్ డాక్టర్ హరి విక్రమ్ ఆర్ఎంపి డాక్టర్ ఆకుల నాగరాజు మహిళా జేఏసీ జిల్లా ప్రతినిధులు బొబ్బటి కరుణ ఆరిగేల విజయలక్ష్మి కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి పోటీలలో వెండి పథకం సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థి...

**విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**




కోరుట్ల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల గురుకుల పాఠశాల విద్యార్థులు ఈనెల 21 నుండి 23 వరకు జరిగిన సీఎం కప్ రెండు ఎడిషన్ లో జరిగిన యోగ పోటీలలో మిక్విన్ అనే విద్యార్థి ద్వితీయ బహుమతి (వెండి పథకం) సాధించినందుకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అభినందించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజులలో ఆరోగ్యంగా ఉ ండాలంటే యోగా ఎంతో అవసరమని అన్నారు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు అజయ్ ప్రిన్సిపాల్ బండి బాబు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ అధికారులు...**




జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు పరీక్షలు పారదర్శకంగా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్ పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని వారికి అవ

# డిజిటల్ హెల్త్ కార్డుల పై అపోహాలు వద్దు...

**ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి**



జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న డిజిటల్ హెల్త్ కార్డులపై అపోహాలు వద్దని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి అన్నారు గురువారం స్థానిక ఓల్డ్ హైస్కూల్లో పని చేస్తూ ఈనెల లో ఉద్యోగ విరమణ పొందుతున్న రాళ్లబండి సావిత్రి మోహన్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ (సోషల్) కు సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ హెల్త్ కార్డుల నిర్వహణ ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిర్వహణ ఉంటుందని వారన్నారు ఉద్యోగ ఉ పాధ్యాయులకు పెన్షనర్స్ కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ ఈ స్కీము అన్ లిమిటెడ్ గా వర్తిస్తుందని వారన్నారు అదేవిధంగా సర్వీసు రూల్స్ కు త్వరలోనే పరిష్కారం లభించి పదోన్నతులు వస్తాయని వారన్నారు పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం శాసనమండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సి సాధన కోసం త్వరలోనే ఉ ద్యమిస్తామని అన్నారు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వంపై పోరాడుతామని వారన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే సేవకు కాదు అని ఉద్యోగ విరమణ అనంతరం సేవ చేయాలన్నారు అనంతరం సావిత్రి సేవలను కొనియాడి సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి పీ ఆర్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ సుజాత జిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సెమినార్‌కు ముస్తాబవుతున్న కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల



కామారెడ్డి, ఫిబ్రవరి 26 (వుదయం): స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న జాతీయ సెమినార్ కోసం కళాశాల సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. 60 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి, న్యాక్ 'ఏ' గ్రేడ్ సాధించిన ఈ కళాశాల, ఇప్పుడు జాతీయ స్థాయి అతిథులకు స్వాగతం పలికేందుకు ముస్తాబవుతోంది. కళాశాల ప్రవేశ ద్వారం వద్ద రోడ్డుకు ఇరువైపులా మట్టితో చదును చేసి సుందరీకరణ పనులు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెయింటింగ్ పనులు పూర్తి చేసి స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించారు. సెమినార్ కోసం అత్యాధునిక డిజిటల్ సెమినార్ హాల్‌ను సిద్ధం చేశారు. ఈ సెమినార్‌కు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల నుంచి ప్రముఖ ఆచార్యులు, విశ్లేషకులు విచ్చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత



విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ శ్రీమతి దేవసేన ఐఏఎస్, ప్రస్తుత రేరా చైర్మన్, పూర్వ కామారెడ్డి కలెక్టర్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు హాజరుకానున్నారు. నూతన విద్యా విధానం 'లో మార్పులు, దేశాభివృద్ధిలో ఉన్నత విద్య ప్రాధాన్యతపై ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. "ఈ జాతీయ సెమినార్ నిర్వహణ ద్వారా కళాశాల ర్యాంకింగ్‌ను, నాణ్యతా ప్రమాణాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉందని డాక్టర్ కె. విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ & సెమినార్ చైర్మన్ అన్నారు. "ప్రతిష్ఠాత్మకమైన మా కళాశాలలో ఈ సెమినార్ నిర్వహించడం వల్ల విద్యాపరంగా కళాశాల కీర్తి మరింత పెరుగుతుందని డాక్టర్ కె. కిష్టయ్య, వైస్ ప్రిన్సిపల్, సెమినార్ కన్వీనర్ తెలిపారు.

# అక్రమ సారాయి విక్రేత అరెస్ట్ నిందితుడిని రిమాండ్ తరలింపుగాంధారి ఎస్సై బి. ఆంజనేయులు వెల్లడి




కామారెడ్డి, ఫిబ్రవరి 26 (వుదయం):-గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధారి మండలం రామలక్ష్మణపల్లి గ్రామంలో అక్రమంగా సారాయి తయారు చేసి విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంపై గాంధారి ఎస్హెచ్ఓ బి ఆంజనేయులు, వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో గ్రామానికి చెందిన లాకావత్ రాము అనే వ్యక్తి తన నివాసంలో చట్టవిరుద్ధంగా సారాయిని నిల్వ ఉంచినట్లు గుర్తించారు. సోదాలు నిర్వహించగా, ఎవరికీ అనుమానం రాకుండా ఇంట్లోని ఎయిర్ కూలర్‌లో దాచిపెట్టిన సుమారు 4 లీటర్ల నాటు సారాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన నిందితుడు లాకావత్ రామును గురువారం న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు మాట్లాడుతూ, అక్రమంగా సారాయి తయారు చేయుడం, నిల్వ ఉంచడం లేదా విక్రయించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాటు సారాయి ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదమని, ఇటువంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉ ంచుతుందని తెలిపారు. అలాగే, ప్రజలు తమ పరిసరాల్లో ఎక్కడైనా అక్రమ సారాయి తయారీ లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

# మహోన్నత చరిత్ర కలిగిన ప్రాంతం "గాంధారి ఖిల్లా"జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల /ఫిబ్రవరి 26 /2026 (వుదయం ప్రతినిధి)జిల్లాలోని మందమర్రి మండలంలోని గాంధారి ఖిల్లాకు మహోన్నత చరిత్ర ఉ ందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో నాయకపోడ్ సేవా సంఘం ప్రతినిధి పల్ల సత్యనారాయణ, పుస్తక రచయిత మేసినేని రాజన్న, నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధి గంజి రాజన్న, జిల్లా ప్రతినిధులు పెద్ది రాజన్న, గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి దైనేని రమేష్ లతో కలిసి గాంధారి ఖిల్లా చరిత్ర భాగం-1 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూర్వకాలం ఈ ప్రాంతంలో పాండవులు పర్యటించినట్లు చరిత్ర ఉందని, గిరిజనులు పాండవులను ఆరాధ్య దైవాలుగా కొలుస్తారని తెలిపారు. తెలంగాణలో వనదేవతలను కొలిచే ఆచారం ప్రసిద్ధి పొందిందని, ఈ క్రమంలో గాంధారిఖిల్లా మైసమ్మను దేవతగా కొలుస్తారని తెలిపారు. మహోన్నత చరిత్ర కలిగిన గాంధారి ఖిల్లా ప్రాంత వైభవాన్ని, చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పుస్తక రచన చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈషా గౌతమ స్కూల్ వారి పవర్ ప్లే 2026 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**




జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ ఈషా గౌతమ స్కూల్ వారి పవర్ ప్లే 2026 స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొనీ స్పోర్ట్స్ మీట్ జెండా ఆవిష్కరణ చేసి స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య తో పాటు క్రీడలు చాలా ముఖ్యం అని గ్రౌండ్ లో ఆడాల్సిన పిల్లలు ఫోన్ లో గేమ్స్ ఆడుతున్నారన్నారు 16 ఏండ్ల వయసు వరకు పిల్లలకు సోషల్ మీడియా అకౌంట్స్ నిషేధించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిసిందన్నారు తల్లిదండ్రులు పిల్లలను క్రీడ వైపు ప్రోత్సహించాలన్నారు క్రీడలు మానసిక ఉల్లాసం ప్రశాంత కల్పిస్తాయని పోటీ తత్వం పెంపొందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో డిఈఓ రాము కౌన్సిలర్ చీటి లక్ష్మి నారాయణ ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ కోశాధికారి డాక్టర్ సుధీర్ నాయకులు కొలగాని సత్యం కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల కఠిన చర్యలుఒకరికి 7 రోజుల జైలు శిక్ష, 12 మందికి జరిమానా



కామారెడ్డి, ఫిబ్రవరి 26 (వుదయం):-జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల ప్రాణ భద్రతను పరిరక్షించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా కోర్టు 12 మందికి జరిమానా విధించడంతో పాటు, ఒక నిందితుడికి 7 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం మాత్రమే కాకుండా, అత్యంత ప్రమాదకరమైన చర్య. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాల్లో వాహనం నడిపే వ్యక్తి ప్రాణంతో పాటు, ఇతర నిరపరాధుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రతి వ్యక్తి తన కుటుంబం, పిల్లలు, తనపై ఆధారపడిన వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో ప్రజలు కేసులు, కోర్టు చర్యలు, జరిమానాల గురించి మాత్రమే ఆలోచించకుండా, స్వచ్ఛందంగా తమ ప్రాణ భద్రత, కుటుంబ భద్రత, సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# ఐసిడిఎస్, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి కళాజాతర




కొండపాక ఫిబ్రవరి 26 (వుదయం): మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలోబుధవారం రోజు రాత్రి ఐసిడిఎస్, రిలయన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మిద్దె శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మన ఊరు మన అంగన్వాడి కళా జాతర ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకచ్చితంగా అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉండేటట్లుగా పేరెంట్స్ కు అవగాహన కల్పించడంతోపాటు. అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు నిర్భంద విద్య అనేది లేకుండా, ఆటపాటలతో కూడిన విద్యను అందివ్వడం అనే ముఖ్య ఉద్దేశంతోపిల్లలకు స్వేచ్ఛతో కూడిన ఆటలు, కథల ద్వారా మానసికంగా వారిమేదడు అభివృద్ధిచెందే విధంగాఉంటుందని ఈ కళాజాతర ప్రోగ్రాం ద్వారా చెప్పడం జరుగుతుంది అన్నారు.

గర్భిణీ అయినప్పటి నుంచి బిడ్డకు ఐదు సంవత్సరాలు నిండే వరకు అంగన్వాడీ కేంద్రంలోఅందించే వివిధ రకాల సేవలగురించి తెలిపారు

# సర్వరోగ నివారణ స్వర్ణపాశన...

***స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు..***
***చిన్నపిల్లలకు అమృతంలా స్వర్గప్రాశన పని చేస్తుంది...***
***స్వర్ణప్రాశనను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోండి...***
***డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్***

కోరుట్ల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) సర్వరోగ నివారణకి స్వర్ణ ప్రాశన ఎంతగానో ఉపయోగపడుతుందని కోరుట్ల పట్టణ టీచర్స్ క్లబ్ రోడ్డు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దగ్గర కోరుట్ల ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ప్రాశన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటామని అట్టి స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు వినియోగిస్తున్నారు స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్తువత పెంచుతుంది రోగ నిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుంది శరీర కణజాలాలను పునరుజీవింపజేస్తుంది తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది వెచ్చదనం జీర్ణక్రియ ఆకలి ప్రోత్సహిస్తుంది ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని తేదీ 28 02 2026 శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన వినియోగించుకోవడం వల్ల తరచుగా వచ్చే జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అవస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు కోరారు





# ఉచిత వైద్య శిబిరం

మెట్ పల్లి ఫిబ్రవరి 26 (వుదయం విలేఖరి) లయన్స్ క్లబ్ ఆఫ్ మెట్పల్లి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక చాబిడి వద్ద గల బాలికల జూనియర్ కళాశాల సమీపంలో అరిగేలా సత్యనారాయణ సౌజన్యంతో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు ఎట్టి ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేను కూడా మెట్పల్లి లయన్స్ క్లబ్ సభ్యునిగా ఉన్నానని సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మెట్పల్లి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నారని సేవా కార్యక్రమం ద్వారా దాదాపు 28 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని ఈరోజు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఇవే కాకుండా ఇంకా ఉచిత కుట్టు మిషన్ కింద అలాగే గుండె వైద్య శిబిరాలు క్యాన్సర్ శిబిరాలు చలికాలంలో పేదలకు చెద్దర్లు పంపిణీ ఎండాకాలంలో గొడుగులు వీధి వ్యాపారస్తులకు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చాలా చేస్తారని తెలిపారు అనంతరం అధ్యక్షులు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రేకుర్తి కంటి డాక్టర్ ప్రభాకర్ గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 200 మందికి పైగా విచ్చేయగా వారికి కంటి పరీక్షలు నిర్వహించి 40 మందికి కంటి చికిత్స నిమిత్తం రేకుర్తి ఆఫీస్ కి తరలించడం జరిగిందని ఈ సంవత్సరం 9వ కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని పట్టణంలో మండల గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం క్యాన్సర్ నిర్ధారణ సేవా కార్యక్రమం గుండె సంబంధించిన పరీక్ష ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇటువంటి సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి క్లబ్ అధ్యక్షులు వేలుముల శ్రీనివాసరావు మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కౌన్సిలర్లు భక్తుల నరేష్ గుడికందుల అజయ్ బొడ్ల రమేష్ హరి గల రాకేష్ జావిద్ ప్రోహర్ తుకారాం హరిజన సత్యనారాయణ డాక్టర్ ప్రభాకర్ ఇల్లెందుల కిషన్ మర్రి భాస్కర్ ఆల్ రౌండర్ గంగాధర్ కొమ్ముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్...




కోరుట్ల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణ నంది చౌరస్తా వద్ద కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురు కావద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని కోర్టు వారి యందు హాజరు పరచి తగు జైలు శిక్ష లేదా జరిమానా విధించబడును ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు...

### పరీక్షా కేంద్రానికి సమయానికి రాకపోవడంతో వెనుదిరిగిన ఇద్దరు విద్యార్థులు






కోరుట్ల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు సెంటర్లలో మొత్తం 1321 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 50 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు కాగా 1271 మంది విద్యార్థులు పరీక్ష రాశారు కోరుట్ల పట్టణ మాస్ట్రో జూనియర్ కళాశాల వద్ద పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థి రెహాన్ జగిత్యాల నివాసుడు 16 నిమిషాలు ఆలస్యంగా మహమ్మద్ తాజ్ 40 నిమిషాలు ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి రావడంతో వారిని పరీక్షా కేంద్రానికి అనుమతించకపోవడంతో వెనుదిరిగిపోయారు

# గంజాయి సాగు సరఫరా అమ్మకానికి పాల్పడిన నిందితునికి సంవత్సరాల కారాగర శిక్ష...

**పదివేల రూపాయల జరిమానా...**

**కీలక తీర్పు వెల్లడించిన ఒకటవ ఆదనప జిల్లా అండ్ సెషన్ జడ్జ్ ఎస్ నారాయణ**

**గంజాయి పెంపకం సేవించడం అమ్మకానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) గంజాయి సాగు సరఫరా అమ్మకానికి పాల్పడిన అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు మోస్రం నాగనాథ్ (41) కు న్యాయస్థానం ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించింది నిందితుడు తనకు ఉన్న వ్యవసాయ భూమిలో సోయా ప్రతి పంటలు వేస్తూ జీవనం సాగించేవాడు అదనపు డబ్బు సంపాదన కోసం ప్రతి పంట మధ్య గంజాయి మొక్కలను రహస్యంగా సాగుచేసినట్లు విచారణలో వెల్లడింది గంజాయి మొక్కలను పెంచి వాటి ఆకులు, కొమ్మలను కోసి ఎండబెట్టి గంజాయిగా తయారు చేసి స్వయంగా వినియోగించడంతోపాటు గంజాయి అలవాటు ఉన్నది యువతకు వెక్కిరిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది తేదీ 7 11 2023 ఉదయం నిందితుడు తన వద్ద ఉన్న ఎండు గంజాయి ని ఒక సంచిలో పెట్టుకొని రాయికల్ పట్టణానికి తీసుకువచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో రాయికల్ పోలీసులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అతని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద సుమారు ఒకటి కిలో 500 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైనది పంచనామ నిర్వహించి ఒక కిలో 500 గ్రాముల ఎండు గంజాయి ఒక మొబైల్ ఫోన్లో స్వాధీనం చేసుకున్నారు అనంతరం నిందితునిపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ ను న్యాయస్థానంలో దాఖలు చేశారు ఇట్టి కేసులో సాక్షాదారాలను పరిశీలించిన అనంతరం గురువారం ఒకటవ అదనపు జిల్లా అండ్ సెషన్ జడ్జి ఎం నారాయణ నిందితున్ని దోషిగా నిర్ధారించి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల సాగు సరఫరా రవాణా విక్రయం చట్ట విరుద్ధమే కాకుండా సమాజానికి హానికరమని ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకర్తల పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇలాంటి కళాభాలపై ఎలాంటి సమాచారం ఉన్న సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ హండ్రెడ్ కు తెలియజేయాలని కోరారు ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన అప్పటి రూరల్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ అజయ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె మల్లేశం గౌడ్ సీఎం ఎస్ఐ శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ నరేష్ సి ఎం ఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్ కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు



# జిల్లాలో రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం...

జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది జనరల్ కోర్సులకు సంబంధించి 5832 ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 801 హాజరు కాగా 133 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు మొత్తంగా 98.3శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కోరుట్ల లోని పి ఆర్ బి ఎం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరీక్ష కేంద్రాల్లో కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కి లోనైనా కూడా టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చునీ జిల్లా పరీక్షల కన్వీనర్ బి నారాయణ తెలిపారు

# మాంస ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం...

### కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్




కోరుట్ల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పశువైద్య కళాశాలలో పశు ఉత్పత్తుల సాంకేతిక విభాగంలో తేదీ 26 2 2026న 25 మంది ఎస్సీ లబ్ధిదారుల కోసం మాంస ఉత్పత్తులు విలువలు జోడింపు మాంసం ఉత్పత్తులపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాంస ఉత్పత్తి మాంస ప్రాసెసింగ్ ప్రాముఖ్యతపై వివరంగా మాట్లాడారు అలాగే ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాల వైపే మారడం తగిన అవసరం ఉందని ముఖ్యంగా వెల్లడించారు చిన్న స్థాయి వ్యవసాయంలో కుందేలు పెంపకం (రాబిట్రి) పంది పెంపకం (పిగ్గరి) అని నెలకు గొర్రెలు మేకల పెంపకం కోళ్ల పెంపకంతో పాటు క్వైల్ పెంపకం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు ఇట్టి శిక్షణకు అవసరమైన నిధులను హైదరాబాద్ జాతీయ మాంసం పరిశోధన సంస్థ డైరెక్టర్ అందించారు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం విధులు సమకూర్చడంలో సహకరించిన ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ పి బస్వారెడ్డి డాక్టర్ యోగేష్ గడేకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు శిక్షణ పుస్తకాలు అందించారు రైతుల నుండి అభిప్రాయాన్ని సేకరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరావు డాక్టర్ ఈ కుమార్ డాక్టర్ సుష్మ డాక్టర్ అనిత డాక్టర్ శిరీష డాక్టర్ భవ్య డాక్టర్ రాజు డాక్టర్ అర్చన డాక్టర్ ప్రజ్ఞ డాక్టర్ అలియా తహసీన్ తదితరులు పాల్గొన్నారు

# పగడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ...

**మేడిపల్లి కోరుట్ల మెట్పల్లి ఇబ్రహీంపట్నం మండలాల్లోని పరీక్షా కేంద్రాల పరిశీలన...**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**



కోరుట్ల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా గురువారం మేడిపల్లి కోరుట్ల మెట్పల్లి ఇబ్రహీంపట్నం మండలాల్లో గల పరీక్షా కేంద్రాలను జిల్లా అదన కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత పరిశీలించారు పరీక్ష కేంద్రంలో నిర్వహణ విధానం ప్రశ్నపత్రాల భద్రత హాల్టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు పరీక్షా గదుల్లో వెలుతురు త్రాగునీరు శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రావడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టు తిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని తెలిపారు మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా సాగారని సూచించారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు పరీక్షల సమయంలో పారదర్శకత క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో బాధ్యతగా నిర్వహించాలని సూచించారు ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సూచించారు పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు అనంతరం ఇబ్రహీంపట్నం మండలం లోని అమ్మక్కపేట మెట్పల్లి మండలంలోని కొండ్రిక్యాల రైస్ మిల్లులను సందర్శించి పలు రికార్డులను పరిశీలించి నిబంధనల ప్రకారం గడువు లోపల నిర్దేశించిన కోటను పూర్తి చేయాలని ఆదేశించారు అలాగే 54 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి తహసిల్దార్ కృష్ణ చైతన్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం కథలాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విచ్చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షులు శేఖర్ నాయకులు పులి హరి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ భూమి సుదర్శన

**రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి**


**తహసిల్దార్ కృష్ణ చైతన్య**



కోరుట్ల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంనకు చెందిన పట్టాభూమి సర్వే నెంబర్ 1492 లో మూడు ఎకరాల 17 గుంటల స్థలం లో గుర్తుతెలియని వ్యక్తులు వేసిన దారిని తొలగించి కందకం తీయడం జరిగింది అందుకు సంబంధించిన భూమిని గురువారం కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య మండల సర్వేయర్ కుమారస్వామి సందర్శించి స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

# చైర్ పర్సన్ గా బాధితులు స్వీకరించిన సమిండ్ల వాణి

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ యిం సంజయ్ కుమార్



జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా సమిండ్ల వాణి శ్రీనివాస్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్పందన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సమిండ్ల వాణి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ పారిశుధ్యం పచ్చదనం టౌన్ ప్లానింగ్ పట్టణ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గం దృష్టి సారించాలన్నారు వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు త్వరిత గతిన జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రధాన సమస్యలు బడ్జెట్ కేటాయింపుల పై చర్చించాలని జగిత్యాల పట్టణ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం సీనియర్ నాయకులు గట్టు సతీష్ కౌన్సిలర్ లు అధికారులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి వెండి బంగారు సాధించిన విద్యార్థులు

### విద్యార్థులు అభినందించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్




జగిత్యాల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తల పెట్టిన 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 సందర్భంగా జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాల నుండి గ్రామాల నుండి క్రీడా పోటీలు పాల్గొని రాష్ట్ర స్థాయిలో బంగారు పథకం వెండి పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అభినందించారు కబడ్డీ ఖోఖో యోగ బాస్కెట్బాల్ బాక్సింగ్ కిక్ బాక్సింగ్ జూడో జిమ్నాస్టిక్స్ మొదలగునవి క్రీడా పోటీలు పాల్గొన్న క్రీడలు బాలిక/మహిళ క్రీడకరిణిలు పాల్గొన్నారని ఇందులో క్రీడాకారిణిలకు ఈ నెల 20 నుండి నిర్వహించచైన రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించడం మన జిల్లాకు గొప్ప పేరు వస్తుందన్న జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ బాస్కెట్ బాల్ బాలుర కాంస్య పథకం ఖోఖో బాలుర కాంస్య పథకం బాక్సింగ్ రజత పథకం యోగ జావెలిన్ త్రో కిక్ బాక్సింగ్ లో రజత పథకాలు సాధించారు ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ రవికుమార్ పీటీలు తదితరులు పాల్గొన్నారు